బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ భరోసా



బాధిత కుటుంబ సభ్యులకు ఎల్వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

- **అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు**

అయిజ, సెప్టెంబర్ 9 : కార్పొరేట్ దవా ఖానల్లో శస్త్రచికిత్స చేయించుకునే కుటుంబాలకు సీఎం ఆర్ఎఫ్ భరోసా కల్పిస్తుందని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. సోమవారం కర్నూల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అయిజ మండలంలోని ఉత్తనూర్ గ్రామానికి చెందిన వెంకన్నకు శస్త్రచికిత్స కోసం రూ.37,500 ఎల్వోసీ చెక్కును లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలు మెరుగైన వైద్యం కోసం సీఎం ఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాంచంద్రారెడ్డి, బోయ శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీ సముద్రం చెరువును పరిశీలించిన చిన్నారెడ్డి

గండి పడ్డ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న చిన్నారెడ్డి

గోపాల్‌పేట, సెప్టెంబర్ 9 : ఇటీవలే కురుస్తున్న వానలకు మండలంలోని తాడిపర్తి లక్ష్మీ సముద్రం చెరువు అలుగు బలహీనంగా మారడంతో గండి పడింది. గండి పడిన ప్రదేశాన్ని సోమవారం ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి రైతులతో కలిసి పరిశీలించారు. దిగువన ఉన్న పంట పొలాల పైకి నీళ్లు వెళ్లడంతో పంటలు దెబ్బతిన్నాయి. రైతులు నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని చిన్నారెడ్డి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య, రామకృష్ణ, ఎలిషా గ్రామస్తులు బుడ్డయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

- **నీట మునిగిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

పెద్దమందడి, సెప్టెంబర్ 9 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నీట మునిగిన రైతన్నలు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెల్టూరు గోపాల సముద్రం చెరువు పూర్తిగా నిండడంతో బ్యాక్ వాటర్‌లో మద్దిగట్ల రైతుల పంట పొలాలను ముంచెత్తడంతో ఎమ్మెల్యే రైతులతో కలిసి భూములను పరిశీలించారు. నూతనంగా నిర్మించిన చెరువు కట్ట నిర్మాణంలో అలుగును పెంచారని దాంతో చెరువు నీరు పంట పొలాల్లోకి వచ్చి చేరిందని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంటలు మునిగిన రైతులు అధైర్యపడోద్దని తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.. ఆయనతో పాటు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

గణపతిని దర్శించుకున్న సింగిరెడ్డి వాసంతి

వల్లభ్‌నగర్‌లో విఘ్నేశ్వరునికి పూజలు చేస్తున్న సింగిరెడ్డి వాసంతి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 9 : జిల్లా కేంద్రంలోని 23వ వార్డు వల్లభ్‌నగర్ కాలనీలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుని సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి బొడ్డెమ్మ ఆడి భక్తులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో నాగమ్మ, జోహెబ్ హుస్సేన్, గౌడ నాయక్, శివుడు పాల్గొన్నారు.

యోగాతోనే మెరుగైన ఆరోగ్యం

- **జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి**

యోగాసన పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసాపత్రాలు, మెడల్స్‌ను అందజేస్తున్న జిల్లా క్రీడల అధికారి సుధీర్‌రెడ్డి

వనపర్తి,సెప్టెంబర్ 9(నమస్తే తెలంగాణ) : యోగాతోనే ఆరోగ్యాన్ని మరింత పదిలం చేసుకోవచ్చని జిల్లా క్రీడల అధికారి సుధీర్‌రెడ్డి అన్నారు. జిల్లా స్థాయి యోగాసనా పోటీలను బాలుర మైదానంలోని ధ్యాన్‌చంద్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా రకాల జబ్బులు రాకుండా యోగా నిరోధిస్తుందని, విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన పలువురికి ప్రశంసా పత్రాలు, మెడల్స్‌ను అందజేశారు. యోగాసన కార్యక్రమాలను విరివిగా నిర్వహిస్తున్న రాంరెడ్డి, సుగుణలను ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.

NT-331762

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

సామాన్యుడికి అర్థమయ్యే రీతిలో కాళోజీ రచనలు

- **కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి, సెప్టెంబర్ 9(నమస్తే తెలంగాణ): ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు సామాన్య మానవుడికి కూడా అర్థమయ్యేలా అనేక కవిత్వాలు రాసి ప్రజలను చైతన్యం చేశారని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం కాళోజీ జయంతి సందర్భంగా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సమాజంలో అన్యాయాన్ని ఎదిరించడం, ప్రశ్నించడమే కాళోజీకి నిజమైన నివాళులు అని అర్పించడమని కలెక్టర్ పేర్కొన్నారు.

నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

గణనాథుల నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు లైన్ డిపార్ట్ మెంట్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నిమజ్జనం 5,7,9,11 రోజుల వారీగా జరుగుతుందని, ఇందుకు నల్లచెరువు, పెబ్బేరు మండలం రంగాపూర్‌లో ఎక్కువగా వినాయకులను నిమజ్జనం చేసే అవకాశం ఉన్నందున రెండు చోట్ల నిమజ్జనానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రెండు భారీ క్రేన్‌లు, విద్యుత్ సౌకర్యం, మైక్ సిస్టం, బారికేడింగ్ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ చూసుకోవాలని, 20మంది గజ ఈత గాళ్లను మత్స్య శాఖ అధికారి అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ ఇంజిన్, లైవ్ జాకెట్లు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఫైర్ అధికారిని ఆదేశించారు. అలాగే వైద్య శాఖ ద్వారా 108 అంబులెన్స్, ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జనం రోజు మధ్యాహ్నం 12 గంటలోగా శోభాయాత్రలు ప్రారంభమయ్యేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు.

పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలి

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించాలని, దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తు చేసిన వారికి వెంటనే అనుమతులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నూతన పరిశ్రమల ఏర్పాటు కోసం 22 దరఖాస్తులు వచ్చాయని జిల్లా పరిశ్రమల శాఖ ఇన్‌చార్జి రఘునాథ్ వివరించారు. పరిశ్రమల అనుమతులకు ఆయా శాఖల వారీగా గడువులోపు పనులను పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మైన్స్, గ్రౌండ్ వాటర్, రెవెన్యూ, ఇరిగేషన్ తదితర శాఖలకు సంబంధించిన అనుమతులు సకాలంలో ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఆయా సంక్షేమ శాఖల ద్వారా స్వయం ఉపాధికి రుణాలు పొంది సబ్సిడీ పొందేందుకు అర్హులైన 20 లబ్ధిదారులకు టీఫైడ్ ద్వారా సబ్సిడీ విడుదల చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది.

సమస్యలను పరిష్కరించాలి

వివిధ సమస్యలతో ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం నగేశ్‌లతో కలిసి సోమవారం కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 71 దరఖాస్తులు వచ్చాయని ఎలాంటి అలసత్వం వహించకుండా దరఖాస్తులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రజాభవన్‌లో 11న ప్రజావాణి

ప్రతి మంగళ, శుక్రవారాల్లో హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించే ప్రజావాణిలో స్వల్ప మార్పు చోటు చేసుకున్నదని కలెక్టర్ ఆదర్శ్ సురభి సోమవారం ప్రకటన తెలిపారు. 10వ తేదీ మంగళవారంన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని 11న బుధవారం నిర్వహిస్తారని తెలిపారు.16వ కేంద్ర ఆర్థిక సంఘంతో ప్రజాభవన్‌లో సమావేశాలున్నందునా మరుసటి రోజుకు ప్రజావాణి మార్పు చేసినట్లు చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం నగేశ్, అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్, కలెక్టరెట్ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

ప్రజల్లో చైతన్యం కల్పించిన ప్రజాకవి కాళోజీ

కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

- **జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్**

గద్వాల, సెప్టెంబర్ 9: రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని కలెక్టర్ సంతోష్ చెప్పారు. సోమవారం కలెక్టరేట్‌లో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజాకవి, పద్మవిభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి బాటలు వేసిన గొప్పవ్యక్తి కాళోజీ అని ఆయన జయంతిని తెలుగు భాష దినోత్సవంగా నిర్వహించుకోవడం గొప్ప విశేషమన్నారు. పుట్టుకనీది చావునీది బతుకంతా దేశానిది అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాష సాహిత్య సేవా దిశగా సాగిందన్నారు. కాళోజీని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవచేయాలన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అధికారులు రమేశ్‌బాబు, పుష్పమ్మ, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత

గద్వాల, సెప్టెంబర్ 9 : ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నర్సింగరావు, శ్రీనివాసరావులతో కలిసి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 50 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో బుధవారం ప్రజావాణి

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 9 : హైదరాబాద్‌లో ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి బుధవారానికి వాయిదా వేసినట్లు కలెక్టర్ సంతోష్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశాలు నిర్వహిస్తున్నందున మంగళవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు తెలిపారు.

ఈ కాలపు వేమన కాళోజీ

కొత్తకోటలో కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 9: ఈ కాలపు వేమన, యుద్ధ కవి కాళోజీ అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జిల్లా గ్రంథాలయాల్లో వేర్వేరుగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధికారి మనోజ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి, వ్యాఖ్యత డాక్టర్ నాయకంటి నర్సింహశర్మ, గంధం నాగరాజు, మండ్ల దేవన్న, బాలేమియా, వెంకటస్వామి, రాములు, పరమేశ్వరాచారి, మురళీధర్‌చారి, రమేశాచారి, కళాశాల అధ్యాపకులు దాంసింగ్, వైస్ ప్రిన్సిపాల్ ఉమా, అకాడమిక్ కో-ఆర్డినేటర్ యాదగిరిగౌడ్, రంజిత్, మల్లికార్జున్, మల్లయ్య, రాఘవేంద్ర, మూర్తి, వెంకటస్వామి, గ్రంథాలయ సిబ్బంది ప్రతాప్, శ్రీనివాసులు, తేజ్‌కుమార్ పాల్గొన్నారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, సెప్టెంబర్ 9 : శాంతినగర్‌లో సోమవారం ప్రిన్సిపాల్ రామ ఓబులేసు ఆధ్వర్యంలో కాళోజీ జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఏడుకొండలు, జీవజయరాజు, ప్రదీప్‌కుమార్, బీసన్న, చంద్రశేఖర్, మహేశ్, ప్రసాద్ , విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాకవి కాళోజీ

ఇటిక్యాల, సెప్టెంబర్ 9 : తానెవరికి బానిసను కానని ఎలుగెత్తి చాటిన గొప్ప ప్రజాకవి కాళోజీ అంటూ తాసీల్దార్ నరేందర్ పేర్కొన్నారు. తాసీల్దార్ కార్యాలయంలో సోమవారం కాళోజీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ భీంసేన్‌రావుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ వైతాళికునికి ఘన నివాళి

భిల్లాఘణపురం, సెప్టెంబర్ 9: తెలంగాణ గొంతుక, ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను సోమవారం మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ పాండు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

పెబ్బేరు, సెప్టెంబర్ 9 : పెబ్బేరు మండలంలో యాపర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, సెప్టెంబర్ 9 : ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని తాసీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, వైస్ చైర్మన్ గోపి, కమిషనర్ నూరుల్ నదీబ్ కాళోజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీవో నర్సింహయ్య, ఆర్ఐ గోపాల్, మున్సిపల్ మేనేజర్ యూసుబ్ ఉన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట,సెప్టెంబర్ 9 : కొత్తకోట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేసిని నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఖాజామైనుద్దీన్, కొండారెడ్డి, తిరుపతయ్య, నాగన్నసాగర్, మున్సిపల్ మేనేజర్ రవీందర్‌బాబు సిబ్బంది పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్,సెప్టెంబర్ 9 : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ సుదర్శన్‌రెడ్డి, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, సెప్టెంబర్ 9 : ప్రజాకవి కాళోజీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అమరవాయి జెడ్పీహెచ్ఎస్‌లో తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి జీహెచ్ఎం నరేశ్ ఆధ్వర్యంలో పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనుంజయ, సుమలత, ఆనంద్‌కుమార్, సరిత, వీరన్న, అరుణ రాణి తదితరులు పాల్గొన్నారు.

పదో పటాలంలో ..

ఎర్రవల్లి చౌరస్తా, సెప్టెంబర్ 9 : ఎర్రవల్లి మండలంలోని అన్ని గ్రామాలో సోమవారం కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎర్రవల్లి చౌరస్తాలోని పదో పటాలంలో అదనపు కమాండెంట్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు చౌహాన్, శ్రీనివాసరావు, ఆర్ఐలు రాజేశ్, గోపాల్, రాజారావు, చంద్రశేఖర్, జేఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అయిజ మండలంలో..

అయిజ, సెప్టెంబర్ 9 : తెలంగాణ భాషా సాహిత్యానికి పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు చేసిన సేవలు కీలకమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో కాళోజీ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో యువతిపై లైంగిక దాడి

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 9 : ప్రేమ పేరుతో గద్వాలకు చెందిన యువకుడు ఓ యువతిపై లైంగిక దాడికి పాల్పడిన ఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం నిజమాబాద్ జిల్లా బైంసాకు చెందిన ఓ యువతికి సామాజిక మాధ్యమంలో గద్వాలకు చెందిన యువకుడు పరిచయమయ్యాడు. ఈ క్రమంలో యువకుడు ప్రేమ పేరుతో ఆయువతిని హైదరాబాద్‌కు రప్పించి ఓ హోటల్లో 20రోజులుగా ఆమెపై లైగింక దాడికి పాల్పడ్డాడు. యువకుడి వేధింపులను భరించలేని యువతి తన లోకేషన్‌ను తల్లిదండ్రులకు తెలిపింది. వారు పోలీసుల సహాయంతో హైదరాబాద్‌లోని హోటల్‌కు చేరుకొని యువకుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.

ఉరేసుకొని వృద్ధుడి ఆత్మహత్య

అమరచింత, సెప్టెంబర్ 9: పట్టణంలోని శ్రీకృష్ణనగర్‌లో నివాసం ఉంటున్న నర్సింహ (65) సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాలనీవాసుల కథనం ప్రకారం నర్సింహకు భార్య, ఇద్దరు కుమారులు ఉండగా వారు పొట్టకూటి కోసం హైదరాబాద్‌కు వెళ్లగా ఇంటి వద్దనే ఉంటున్నా ఎక్కువగా మద్యం తాగేవాడు. ఈ క్రమంలో సోమవారం అతను ఉరేసుకొని మృతి చెందడంతో స్థానికులు చూసి భార్య పిల్లలకు సమాచారం అందించారన్నారు. ఈవిషయంపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని అమరచింత ఎస్సై సురేశ్‌తెలిపారు.

కస్టమ్ హైరింగ్ సెంటర్ల ఏర్పాటు

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 9 : జిల్లాలోని 11మండలాల్లో కస్టమ్ హైరింగ్ ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. సోమవారం డీఆర్డీవో, డీఏవో, డీఎస్ఎస్‌వో తోపాటు ఏపీఎంలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరచింత, చిన్నంబావి, రేవల్లి మండలాల్లో కస్టమ్ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, డ్రోన్లు, గుంతలు తీసే యంత్రాలు, ఎలక్ట్రిక్ రంపపు యంత్రాలు, గడ్డి చుట్టాలు చుట్టే యంత్రాలు, వాటర్ ట్యాంకర్లు, చెట్లు ఎక్కే నిచ్చెన లాంటి వ్యవసాయ పరికరాలకు గిరాకీ ఉన్నందున ఆ యంత్రాలను కొత్తగా ఏర్పాటు చేసే సెంటర్లలో కొనుగోలు చేసి అద్దెకు ఇవ్వాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

భీమా రాజేశ్వరమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట,సెప్టెంబర్ 9 : కొత్తకోట పట్టణానికి చెందిన భీమా బాలకృష్ణ తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వడ్డెవాట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి రాంరెడ్డి మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట మాజీ ఎంపీపీ గుంత మౌనిక, చెన్నకేశవరెడ్డి, గుంతమల్లేశ్, లక్ష్మిరెడ్డి తదితరులు ఉన్నారు.

పోలీస్ ప్రజావాణికి 8 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 9 : జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 8 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల గిరిధర్ చెప్పారు. ప్రజలు నిర్భయంగా ఫైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవలు వినియోగించుకోవాలని ఎస్పీ చెప్పారు.

ఆక్రమణల తొలగింపునకు గడువు ఇవ్వాలి

అయిజ, సెప్టెంబర్ 9 : గద్వాల, రాయచూర్, కర్నూల్ రహదారుల్లో ఆక్రమణలు తొలగింపునకు వారం రోజులు గడువు ఇవ్వాలని దుకాణాల యజమానులు మున్సిపల్ చైర్మన్ దేవన్న, వైస్‌చైర్మన్ నర్సింహులను కోరారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో దుకాణాల యజమానులు చైర్మన్, వైస్‌చైర్మన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువైపులా 50 అడుగుల వరకు ఆక్రమణలను తొలగిస్తుండటంతో చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని, 45 అడుగుల వరకు తొలగించి, 5 అడుగులు డ్రైనేజీ నిర్మాణం కోసం ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

నష్ట పరిహారం రూ.30వేలు చెల్లించాలి

అమరచింత, సెప్టెంబర్ 9 : వరదలతో పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం అందజేయాలని సీపీఐ తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి తిరుపతయ్య డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ నేతలు అబ్రహం, భాస్కర్‌తో అమరచింత తాసీల్దార్ రమేశ్‌రెడ్డిని కలిసి పంట నష్టపోయిన రైతుల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఎకరాకు ముప్పై వేల నష్టపరిహారం తోఅందజేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆనంద్, రాములు, ఇమ్మాలన్న ఉన్నారు.

సీడీఎంఏను కలిసిన అలంపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్

అలంపూర్, సెప్టెంబర్ 9 : అలంపూర్ మున్సిపాలిటీ